## శ్రీ రామ చంద్ర మిషన్

శ్రీ రామ చంద్ర మిషన్ (SRCM) విద్య, ఆధ్యాత్మిక సేవలనందిస్తూ విశ్వ ప్రేమ, సోదర తత్వాన్ని వ్యాపింప చేయుటకు అంకితమైన నిస్వార్థ ఆధ్యాత్మిక సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సామాజిక మార్పు సాధించుట స్వీయ పరివర్తనం ద్వారానే సాధ్యమని తద్వారా ప్రేమ, సామరస్యాల పునాదులపై నిర్మించ బడి, సర్వదా శాంతితో జీవించు మానవ సమాజాన్ని సృష్టించడం వీలౌతుందని నమ్ముతూ, మానవ వికాసం మరియు ఐక్యత కొరకు ఈ సంస్థ కృషి చేస్తుంది.

SRCM యువతను సరైన విధంగా తీర్చి దిద్దటానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుంది. నేటి తరంలో నైతిక, సామాజిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడం ద్వారా మాత్రమే దివ్యమైన భవిష్యత్తును ఆశించ వచ్చని ఈ సంస్థ గుర్తిస్తుంది.

## SRCM మరియు ఐక్యరాజ్య సమితి పౌర సమాచార విభాగము

శ్రీ రామ చంద్ర మిషన్ లక్ష్యం మరియు కార్యకలాపాలు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలతో సహజ సారూప్యత కలిగి వుండడం వల్ల శాంతి, సామరస్యాలతో నిండిన మానవ సమాజ నిర్మాణంలో ఈ రెండు సంస్థల మధ్య భాగస్వామ్యం సాధ్యమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్య సమితి పౌర సమాచార విభాగముతో కలసి పనిచేసే దాదాపు 1600 లాభాపేక్ష లేని సంస్థలలో SRCM ఒకటి. మానవ సమాజ సౌభాగ్యం కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ SRCM ఐక్యరాజ్య సమితి శాసనం లోని సిద్ధాంతాలను బలపరుస్తుంది. భారత దేశంలో ఐక్యరాజ్య సమితి ప్రతినిధైన ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్రం భారత్ మరియు భూటాన్ తో కలసి SRCM నిర్వహిస్తున్న కార్యక్రమాలలో వ్యాసరచన కార్యక్రమం చాలా ప్రధానమైనది.

## యువతకు ఆహ్వానము

భవిష్యత్తు యువత భుజస్కంధాలపై ఉందన్న పూర్తి నమ్మకంతో వ్యాసరచన కార్యక్రమం ద్వారా యువతకు చేరువయ్యేందుకు SRCM సంస్థ ప్రతి సంవత్సరం ప్రయత్నిస్తూ ఉంది.

తగినంత కృషి చేస్తే యవ్వనం భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వంటిది. ఇది ఎన్నో అవకాశాలతో నిండిన సమయం అయినప్పటికీ, ప్రతి అడుగూ ప్రమాదాలపై స్వారీ చెయ్యడం వంటిది.

ఈ పోటీ ప్రపంచంలో భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కొనేందుకు యువతను సంసిద్ధం చేయడంలో విద్యారంగం ప్రశస్తమైన కృషి చేస్తున్నప్పటికీ, జీవన ప్రయాసలను ఎదుర్కొనుటకు దోహదపడే నైతిక, ఆధ్యాత్మిక విలువలతో యువత తమకు తాము సన్నిద్ధులు కావడం ఎంతో అవసరం.

సమర్ధత, సమతుల్యత కల ప్రజలతో నడిచే రేపటి ప్రపంచపు నిర్మాణానికి హామీ ఇచ్చే సౌశీల్య నిర్మాణము, సమతుల్యత కల జీవన శైలి, విద్య – ఉద్యోగాభిలాషల సమన్వయం వంటి వాటిపై దృష్టి మరల్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశం. అందరికీ పట్టని ఇటువంటి అతి ముఖ్యమైన అంశంపై లోతుగా ఆలోచించి మీ భావాలను స్వతంత్రంగా వ్యక్తీకరించేందుకు ఈ అద్వితీయమైన అవకాశాన్ని వినియోగించుకొనేందుకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

## నియమ నిబంధనలు

- హిందీ, ఇంగ్లీషు మరియు తెలుగులలో ఏభాషలోనైనా వ్యాసరచన చెయ్యవచ్చు.
- భాగస్వామ్య సంస్థలనుండి అర్హత కలిగిన ఔత్సాహిక విద్యార్థులందరినీ అనుమతించి తమ వ్యాసాలను ఆగస్ట్ 31, 2012 లోగా పాఠశాల ప్రతినిధికి అందచేయుటకు వీలు కల్పించాలి. విద్యాసంస్థ వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొత్తం విద్యార్థుల జాబితా తోపాటుగా ప్రతి భాషా విభాగం నుండి ఎంపిక చేసిన 5 ఉత్తమ వ్యాసాలను SRCM ప్రతినిధికి సెప్టెంబరు 15, 2012 లోగా అందచెయ్యాలి.
- వ్యాసాలను A4 కాగితంపై నలుపు లేదా బ్లూ ఇంక్ తో మాత్రమే వ్రాయాలి. అన్ని వ్యాసాలకు బయోడేటాను ఖచ్చితంగా జత చెయ్యాలి. ఎన్నిక చేసిన వ్యాసాలపై మార్కులను నమోదు చెయ్యరాదు.
- ఈ అంశాన్ని గురించి చదివి పరిశోధించుటకు అనుమతి ఉంది కావున ప్రోత్సహించండి. వ్యాసంలో వ్యక్తీకరించిన భావాలు మీ సొంతవై వుండాలి. ఇతరుల భావాలను ఉదహరించునపుడు వారి పేరును లేదా మూలాలను గుర్తించండి.
- ఇవ్వబడిన రెండు విభాగముల నుండి మీకు చెందిన విభాగములోని అంశం పైనే వ్యాసరచన చెయ్యాలి.
- రెండు విభాగాలలోనూ పదాల పరిమితి 1000 కి దాటకుండా చూసుకోవాలి. ఏవిధమైన బొమ్మలు గీయుట వంటివి చెయ్యరాదు.

## గుర్తింపు

భారత విజేత: ప్రతి కేటగిరిలో అన్ని భాషలకు కలిపి జాతీయ స్థాయిలో ఒక ఉత్తమ వ్యాసాన్ని ప్రథమ విజేతగా ఎంపిక చేస్తారు. అలాగే ద్వితీయ విజేతకు కూడా పురస్కారం అందచేస్తారు.

జాతీయ బహుమతి: ప్రతి కేటగిరి నుండి మూడు భాషా విభాగాలలో జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన మొదటి మూడు ఉత్తమ వ్యాసాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేస్తారు.

ప్రాంతీయ బహుమతి: ఈ కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో 28 ప్రాంతీయ విభాగాలుగా విభజించారు. ప్రతి ప్రాంతం నుండి రెండు కేటగిరీలలోనూ, మూడు భాషలలో రచించిన వ్యాసాలలో వేరు వేరుగా మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి ప్రాంతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేస్తారు.

విద్యాసంస్థల స్థాయి సర్టిఫికేట్ :

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యాసంస్థ నుండి ప్రతి విభాగంలోనూ భాషల వారీగా రెండు ఉత్తమ వ్యాసాలకు యోగ్యతా పత్రాలను (సర్టిఫికేట్) అందచేస్తారు.

---

విద్యార్థులు జాతీయ బహుమతికి అర్హత సాధించుటకు చివరగా టెలీఫోన్ ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి ఉంటుంది.

భారత విజేతలకు ట్రోఫీలను బహుకరిస్తారు. జాతీయ విజేతలకు మొమెంటోలను ప్రధానంచేస్తారు. విజేతలందరికీ UNIC డైరెక్టర్, SRCM అధ్యక్షుల సంతకాలతో కూడిన యోగ్యతా పత్రాలను అందచేస్తారు.

## ముఖ్యమైన తేదీలు:

విద్యాసంస్థలు ఎంపిక చేసిన వ్యాసాలను అందచేయుటకు

చివరి తేదీ : సెప్టెంబర్ 20, 2012

విజేతలను ప్రకటించు తేదీ : డిసెంబర్ 15, 2012

వివరాలకు సంప్రదించ వలసిన చిరునామా :

## అంశములు

కేటగిరి 1 (తరగతులు 9 – 12)

"భవిష్యత్తులో ఉండదలచుకున్న విధంగా నువ్వు ఇప్పటి నుండే ఉండటం మొదలుపెట్టు"

*ఆలోచించుటకు కొన్ని విషయాలు:*

మనం కోరుకున్న విధంగా ఉండటానికి మనలో మార్పు అనివార్యమైనప్పుడు, అటువంటి మార్పు కొరకు మనము వెంటనే ఎందుకు ప్రయత్నించకూడదు?

ఏదైతే చేయడం అవసరమో, దానిని వీలైనంత త్వరగా పూర్తి చెయ్యాలి.

కేటగిరి 2 (తరగతులు UG – PG)

"మనలో నిక్షిప్తమై ఉన్నదానితో పోలిస్తే మన గతం, మన భవిష్యత్తు చాలా చిన్న విషయాలు"

– రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

*ఆలోచించుటకు కొన్ని విషయాలు :*

మన లోపల ఉన్నదాని కంటే మన చుట్టూ ఉన్న వాటిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నామా?

మనం మానవులుగా ఎలావుండాలో తెలుసుకొనేందుకు ఈ బాహ్య ప్రపంచం మనకు సహాయ పడుతుందా లేక మన సహజ తత్వాన్ని దర్శించుట కొరకు మన అంతరాళంలో శోధించుట అవసరమా?

# అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం 2012

నిర్వాహకులు

## శ్రీ రామ చంద్ర మిషన్

సహకారం

UN Information Centre
New Delhi

## ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్రం భారత్ మరియు భూటాన్